

**సూర్య** www.suryaa.com

19 వ వసంతంలోకి ...

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,28 డిశంబర్ 2025

8 పేజీలు

### ఈ నెల 31నే జనవరి

# పెన్షన్లు పంపిణీ

### జిల్లా కలెక్టర్ వెల్లడి



**ఏలూరు,మేజర్‌న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వంఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఎన్టీఆర్ భరోసాపించను పథకము ఫించన్లు పంపిణీ ప్రభుత్వ ఆదేశంల ప్రకారం నూతన సంవత్సరం కారణంగా 1వ తేది జనవరి, 2026 పంపిణి చేయవలసిన పెన్షన్లు ఈనెల 31వ తేదీన ఉదయం 7 గంటల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ భరోసాపించను పథకము జనవరి,2026 నెల పింఛను చెల్లింపులు 31న ఉదయం 7గంటలకు ప్రారంభం అవుతుందని, ఏలూరు జిల్లాలో జనవరి, 2026 నెలలో 2,59,151 మంది ఫించన్‌దారులకు 113.68 కోట్ల రూపాయిలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.జిల్లాలో ఫించన్‌లు పంపిణీ 31వ తేదీన 100 శాతం పంపిణీ చేయుటకు చర్యలు తీసుకొనటం జరిగిందని, అనివార్య కారణంల చేత 31వ తేదీన తీసుకోని వారికి 2వ తేదీన పంపిణీ చేయబడుతుందన్నారు. జిల్లాలో 5039 మంధి సచివాలయ ఇతర ప్రభుత్వ సిబ్బందితో ఫించనల పంపిణీకి

- తరువాయి 2లో..

### క్రీస్తు జననం

# ప్రపంచానికి వెలుగు

- ప్రేమ,దయ,త్యాగమే నిజమైన మార్గదర్శకం : మంత్రి రామానాయుడు
- ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు






**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఏసుక్రీస్తు జననం ప్రపంచానికి ఒక వెలుగు వంటిదని, ఆయనలోని ప్రేమ,దయ,త్యాగగుణాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో శనివారం సాయంత్రం తన నివాసం వద్ద ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించిన క్రిస్మస్ ఆరాధన మహోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలోపాలకొల్లు నియోజక వర్గంలోని అన్నిగ్రామాలు, పట్టణంలోని అన్ని వార్డుల నుంచి వేలాదిగా క్రైస్తవ సోదరసోదరీమణులు హాజరయ్యారు. ముందుగా

- తరువాయి 2లో..

## నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ జిల్లాకు రాక

### పర్యటన ఏర్పాట్లు పూర్తి : జిల్లా కలెక్టర్ నాగరాణి వెల్లడి





**భీమవరం,మేజర్‌న్యూస్:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ 28వ తేది ఆదివారం జరిగే పెదమైనవానిలంక పర్యటన ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. కేంద్రమంత్రి పాల్గొనే కార్యక్రమాల ఏర్పాట్లను శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈసందర్బంగా పెదమైనవాని లంకగ్రామంలో శివాలయం వద్ద జరుగుచున్న సముద్రపు కోత అడ్డుకట్ట పనులను, మనకి బాత్ కార్యక్రమం,డిజిటల్ భవన్ నందు ఏర్పాటుచేసిన డ్రోన్,ఏఐ నైపుణ్య శిక్షణ తరగతుల ప్రారంభ కార్యక్రమం ఏర్పాట్లు పూర్తయినది ,లేనిది కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. జిల్లాలో కేంద్రమంత్రి పర్యటనలో ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులందరూ సమన్వయంతో సమర్థవంతంగా నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని

- తరువాయి 2లో..

## నేడు నరసాపురంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటన



**భీమవరం,మేజర్‌న్యూస్:** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 28వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు విజయవాడ నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి ఉదయం 11:00 గంటలకు పెదమైన వానిలంక చేరుకుంటారు. ఉ11గంటల నుండి 12 గంటల వరకు మనకి బాత్ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12గంటల నుండి మ.1.30 గంటల వరకు సియోన్ట్ ఏఐ స్కిల్‌హబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం1.30 గంటల నుండి మధ్యాహ్నం1.45 గంటల వరకు సముద్రపు కోత అడ్డుకట్ట పనులను పరిశీలిస్తారు. మ 1.45 గంటలకు పెదమైనవానిలంక నుండి బయలుదేరి మధ్యాహ్నం 2.15 గంటలకు

- తరువాయి 2లో..

## నేడు వైసీపీ నుండి పలువురు జనసేనలో చేరిక

**ఏలూరు, మేజర్‌న్యూస్** :ఏలూరు జిల్లాలోని పలువురు వైసీపీ నాయకులు ఈనెల 28వ తేదీ ఆదివారం జనసేన పార్టీలో చేరనున్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఒక కన్వెన్షన్ హాల్లో జరిగే కార్యక్రమంలో పలువురు వైసీపీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరుతున్నారు. టీ. నరసాపురం, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, ఏలూరు తదితర ప్రాంతాల నుండి పలువురు నాయకులు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు సమక్షంలో ఆ పార్టీలో చేరనున్నారని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

## సూరప్పగూడెం వద్ద రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

- గుర్తు తెలియని వాహనం ఢీకొట్టిందని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో గుర్తింపు



**భీమడోలు,మేజర్‌న్యూస్:** గుండుగొలను – రాజమండ్రి జాతీయ రహదారిపై సూరప్పగూడెం వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. వీరు ముగ్గురు పల్సర్ మోటారు వాహనంపై సూరప్పగూడెం వద్ద రాంగ్ రూట్లో వెళుతుండగా రాజమండ్రి వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో ముగ్గురూ ఘటనా స్థలిలోనే చనిపోయారని భీమడోలు పోలీసులు తెలిపారు.వారు తెలిపిన వివరాల మేరకు చనిపోయిన ముగ్గురు యువకులలో ఎస్‌రఫీ(20), కొయ్యగూర శ్రీరామ్(22), ద్వారకాతిరుమలకు చెందినవారు. మరొక యువకుడు మాండ్రాజు చరణ్(బన్ని) (26)తిమ్మాపురం గ్రామానికి చెందిన వారు. వీరు ముగ్గురు వివిధ కార్యక్రమాలకు పూల డెకరేషన్ పనులను

- తరువాయి 2లో..

# టిడిపి బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి






## – జిల్లా అధ్యక్షులు,ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య

**భీమడోలు,మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా క ృషి చేస్తానని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య అన్నారు. శనివారం భీమడోలు టీడీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు బడేటికీ పార్టీ పూర్వపు అధ్యక్షులు, ఏపీ ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు ఆధ్వర్యంలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు, నిడమర్రు,గణపవరం, భీమడోలు మండల గ్రామాల నుంచి టీడీపీ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరయ్యి జిల్లా అధ్యక్షులు బడేటిని సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో గన్ని మాట్లాడుతూ పార్టీ జిల్లా అధ్యక్షులు బడేటి రాధాకృష్ణయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. బలేటి మాట్లాడుతూ పార్టీ జిల్లా అధ్యక్షులుగా బాధ్యతను శక్తి వంచన లేకుండా నెరవేరుస్తానని, పార్టీ శ్రేణులు ఎవరికి ఎటువంటి పని ఉన్న స్వయంగా తనను కలవచ్చునని, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, నారా లోకేష్‌లు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న క ృషి గొప్పదని,కూటమి పార్టీల వారు ఐక్యతతో కలిసిమెలిసి పనిచెయ్యాలని పిలుపునిచ్చారు.

# సూరప్పగూడెం వద్ద రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

మొదటిపేజి తరువాయి

చేస్తుంటారు. శనివారం తెల్లవారుజామున వీరు ముగ్గురు పల్సర్ మోటార్ వాహనంపై పూల కొనుగోలు కోసం ద్వారకా తిరుమల నుంచి ఏలూరు వెళ్లే క్రమంలో సూరప్పగూడెం వద్ద రాంగ్ రూట్లో ప్రయాణం చేస్తున్నారు. వారికి ఎదురుగా రాజమండ్రి వైపు వెళుతున్న గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే చనిపోయారు.ఆధారాల కోసం క్లూస్ టీం వచ్చింది. భీమడోలు సి.ఐ. విల్సన్ ఆధ్వర్యంలో ఎస్సై మదీనా భాష కేసు నమోదు చేశారు. సంఘటన స్థలాన్ని ఏలూరు డి.ఎస్.పి శ్రావణ్ కుమార్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికికారణమైన గుర్తుతెలియని వాహనం కోసంగాలింపు చేస్తున్నట్టు భీమడోలు పోలీసులు తెలిపారు.ఇక మృతుల కుటుంబ పరిస్థితుల విషయానికొస్తే రఫీ తల్లి సలీమా కూలీగా పని చేస్తున్నారు.శ్రీరామ్ తండ్రి వ్యవసాయ కార్మికులు.చరణ్ తల్లితండ్రులు ఇస్త్రీ చేస్తు జీవనం సాగిస్తారు. ఈ మూడు కుటుంబాలకు మృతులు ముగ్గురే ఆధారం. పూల డెకరేషన్ ద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబ పోషణకు సహకరిస్తున్నారు.

# జిల్లాలోని 18 రోడ్లు అభివృద్ధికి రూ.41.33 కోట్ల నిధులు మంజూరు

**భీమవరం,మేజర్‌న్యూస్:** జిల్లాలో 83.690కిలో మీటర్ల మేర రహదారుల అభివ ృద్ధికి రూ.4,133 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.వీటిలో రెండు రాష్ట్ర రహదారులు 12.580 కిలోమీటర్లు పరిధిలో రూ.900 లక్షలు, జిల్లాలోని 16ప్రధానరహ దారులు 71.110కిలోమీటర్ల పరిధిలో రూ.3,233 లక్షలురోడ్ల అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. భీమవరం – ఎల్.వి.ఎన్ పురం వయా కొమరాడ, అనా కోడేరు రోడ్డు 5/2 –550, 12/120 కిలోమీటర్ల పరిధిలో రోడ్డు అభివ ృద్ధికి రూ.448 లక్షలు, కొల్లేరు టు భీమవరం కి.మీ 15.800 – 20.750, గొల్లల కోడేరు టు నౌడూరు కి.మీ 9/173టు 11/4 కిలోమీటర్ల పరిధిలో రోడ్ల అభివ ృద్ధికి రూ.485 లక్షలు, మొగల్తూరు టు బేతపూడి వయా వెంప రూ.5.200 టు 600, 6/6 టు 9/12 కిలోమీటర్ల పరిధిలో రోడ్ల అభివృద్ధికి రూ.280 లక్షలు, యలమంచిలి టు సరిగాలపల్లి కి.మీ 1.0400 టు 4.260, పాలకొల్లు టు కాజా కి.మీ 1.580 టు 3.583, పిడి రోడ్డు టు గణపవరం 0.0 టు 3.000 కిలోమీటర్ల పరిధిలో రోడ్ల అభివ ృద్ధికి రూ. 370 లక్షలు, మచిలీ టు కోరుకొల్లు కి.మీ 0.000 టు 3/460, 6/7 టు 7/4 కిలోమీటర్ల పరిధిలో రోడ్ల అభివృద్ధికి రూ.380 లక్షలు, కోలమూరు టు కొండేపాడు కి.మీ 0.000 టు 1/6, 3/1 టు 5/2, 7/4 టు 10/0, కవిటంపాకల టు మలవానితిప్ప కి.మీ 0.000 టు 9.100 కిలోమీటర్ల పరిధిలో రోడ్ల అభివృద్ధికి రూ.270 లక్షలు, కాజాటు కలగం పూడి రోడ్లు 5.33 కిలోమీటర్ల మేర అభివృద్ధికి రూ.300 లక్షలు, మార్టేరు టు వడలి రోడ్డుకి.1.700 టు 3.200 కిలోమీటర్ల పరిధిలో రోడ్ల అభివృ ద్ధికి రూ.20 లక్షలు,త్వరలో టెండర్ల ప్రక్రియను పూర్తిచేసి రోడ్లు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

# టీడీపీ బీసీ నాయకుడు మృతి : జెండా కప్పి ఘన నివాళులు





**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** టీడీపీ బీసీ సీనియర్ నాయకుడు కానూరి లింగారావు శనివారం మృతిచెందారు. పార్టీ ఆవిర్భావం నుంచి లింగారావు పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారని మండల టీడీపీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ లింగారావు పార్దేవ దేహాన్ని సందర్శించి తెలుగుదేశం జెండా కప్పి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కిలారు మాట్లాడుతూ లింగారావు మృతి కోటలో పార్టీకి తీరని లోటన్నారు. సొసైటీ అధ్యక్షులు ఘంటా మాధవరావు,మాజీ సొసైటీ అధ్యక్షులు ఘంటా సత్యంబాబు,కొండూరు రాజా, బొల్లు బోయిన కళ్యాణం,కాకి అప్పలరాజు,పార్టీ నాయకులు లింగారావు మృతదేహానికి నివాళులు అర్పించారు.

– టీడీపీకి లింగారావు సేవలు అమూల్యం – టీడీపీకి బీసీ నాయకుడిగా లింగారావు సేవలు అమూల్యం అని మాజీ జడ్పీటీసీ ఘంటా సుధీర్‌బాబు అన్నారు. లింగారావు పార్థీవ దేహానికి సుధీర్‌బాబు, మాజీ ఉపసర్పంచ్ నెక్కలపు సూర్యనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్ డాన్ దివాకర్ బొబ్బిలి, అల్లూరి నాని నివాళులు అర్పించి, పార్టీకి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

# ఈ నెల 31నే జనవరి పెన్షన్లు పంపిణీ

మొదటిపేజి తరువాయి

ఏర్పాట్లు చేయడమైన దని,సచివాలయ సిబ్బంది ద్వారా ఉదయం 7 గంటల నుండి పించను పంపిణి జరిగే విధముగా చర్యలు తిసుకోనవలసినదిగా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు.పింఛను పొందేందుకు పింఛను దారులువారి సంబంధిత ఇళ్లలో అందుబాటులో ఉండేలా సచివాలయసిబ్బంది ద్వారా ముందస్తు సమాచారం అందించాలని కలెక్టర్ వెట్రిసెల్వి డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయరాజును ఆదేశించారు.

# క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగు

మొదటిపేజి తరువాయి

మంత్రి రామానాయుడు క్రిస్మస్ కేకును కట్ చేసి అందరితో పంచుకున్నారు. ఈ సందర్భంగా వందమందికి పైగా పాస్టర్లను కుటుంబ సమేతంగా సత్కరించి నూతన వస్త్రాలు బహుకరించారు. భారీ సెట్టింగ్, డిజిటల్ లైటింగ్ ఎఫెక్ట్స్‌తో గంటన్నర పాటు 70 మంది కళాకారులు ప్రదర్శించిన క్రీస్తు జననం నాటిక మంచి సందేశంతో అందరినీ ఆకట్టుకుంది. కళాకారులు తమ పాత్రలో లీనమయ్యారు.ప్రముఖ సినీ గాయకురాలు ఎం.ఎం. శ్రీలేఖ ఆలపించిన క్రైస్తవ గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పాస్టర్ల సందేశాలు, భక్తిగీతాలు భక్తులను మంత్ర ముగ్ధులను చేశాయి. మంత్రి రామానాయుడు తన ప్రసంగంలో పవిత్ర బైబిల్ గ్రంథంలోని “నీ మంచిని, ప్రేమని మాటల్లోనే కాదు,నీ చేతల ద్వారా కూడా చూపించుబీ అప్పుడే నీవు నిజంగా క్రీస్తు మార్గాన్ని అనుసరిస్తున్నట్టు” అనే వాక్యాన్ని గుర్తు చేశారు. ఏసుక్రీస్తు చూపిన త్యాగ గుణాలు, అనురాగాలు ప్రజల జీవనశైలిని శాంతియుత సమాజంగా మార్చాయని తెలిపారు. క్రీస్తు మార్గం అనుసరణీయమని, ఆచరణీయమని అన్నారు. ప్రజల కొరకు ఏసుప్రభు ప్రాణత్యాగం చేశారని, అందుకే ప్రపంచ దేశాలన్నీ ఆయనను ఆరాధించి ప్రేమిస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్,కూటమి నాయకులు బోణం చినబాబు, ఉన్నమట్ల కబర్ధి, ఎర్రంశెట్టి పద్మారావు, పెచ్చెట్టి వెంకట నరసింహారావు, తులా రామలింగేశ్వరరావు, పాస్టర్లు గోబేరు యేసు కృపా శాంసన్, బత్తుల దేవదానం, జిఎస్ కుమార్, విప్పర్తి విజయ రత్నం, ఎస్ ఎబినైజర్, రాపాక రత్నం రాజు, దానియేల్ , కార్యక్రమసంధానకర్తలుగా పాముల రజిని కుమార్, ఫౌండేషన్ కన్వీనర్ ఆర్ వి అప్పారావు లు వ్యవహరించారు. ఫౌండేషన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు,పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరసోదరీమణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు. అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు.

# నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ జిల్లాకు రాక

మొదటిపేజి తరువాయి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు.ట్రాఫిక్ అంతరాయం లేకుండా పార్కింగ్ ప్లేస్ లో వాహనాలను నిలుపుదల చేసేలా పోలీసు అధికారులు సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్రేలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, నరసాపురం ఆర్డీవో దాసిరాజు,డీఎస్పీ డాక్టర్ శ్రీవేద, డ్వామా పిడి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై దోసి రెడ్డి, డీఈవో ఇ.నారాయణ, డిఆర్‌డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఎల్ డి ఎం నాగేంద్ర ప్రసాద్, జిల్లా అగ్ని అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, ఐసిడిఎస్ పిడిడి.లక్ష్మి, ఆర్అండ్‌బి, ఇరిగేషన్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# నేడు నరసాపురంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటన

మొదటిపేజి తరువాయి

నరసాపురం చేరుకుంటారు. మ.2.15 నుండి 3.15 గంటల వరకు (రిజర్వుడు), మ 3:15 గంటలకు నరసాపురం నుండి బయలుదేరి మ 3: 45 గంటలకు కవిటం చేరుకొని పార్వతీ సోమేశ్వర స్వామి వారిని దర్శించుకుంటారు. సాయంత్రం 4.15 గంటలకు కవిటం నుండి విజయవాడ బయలుదేరి వెళ్లనున్నట్లు జిల్లా సమాచార శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

# నేడు కుంతలగూడెం పంచాయతీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన






**– పంచాయతీ భవన నిర్మాణం కోసం కనకాద్రిపురం వాసుల నిరసన**

**కొయ్యలగూడెం, మేజర్ న్యూస్** ఎట్టకేలకు కొయ్యలగూడెం కుంతలగూడెం పంచాయతీకి కార్యాలయ భవన నిర్మాణానికి ముహూర్తం కుదిరింది. నేడు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రూ. 32 లక్షల వ్యయంతో నిర్మించే ఈ భవనానికి శంకుస్థాపన చేసి,పునాదిరాయి వేసి,శిలాఫలకాన్ని ఆవిష్కరించనున్నారు. యర్రంపేట పంచాయతీలోని దూర దూరంగా ఉన్న కుంతలగూడెం, కనకాద్రిపురం(ఆరిపాటిదిబ్బలు) గ్రామాలను కలిపి ఒక పంచాయతీగా 5 సం.రాల క్రితం కొత్తగా కుంతలగూడెం పంచాయతీని ఏర్పాటు చేసింది. గడిచిన స్థానిక ఎన్నికల్లో ఈ పంచాయతీ పాలకవర్గానికి కూడా ఎన్నికలు జరిగాయి. అయితే అప్పటి నుంచి, ఒక తాత్కాలిక భవనంలో కార్యాలయం నిర్వహిస్తున్నారు. 6 నెలల క్రితం ఈ పంచాయతీకి కార్యాలయ భవన నిర్మాణం కోసం రూ. 32లక్షలు ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ, పంచాయతీ కార్యాలయ భవనాన్ని ఎక్కడ నిర్మించాలనే విషయమై రెండు గ్రామాల నాయకుల మధ్య ఏకాభిప్రాయం కుదరక వివాదాస్పదంగా మారింది. మా గ్రామాల్లోనే నిర్మించాలని రెండు గ్రామాల నాయకులు, ప్రజలు పట్టుపట్టుకుని కూర్చున్నారు. పంచాయతీ కుంతలగూడెం పేరు మీదనే ఉన్నందున అక్కడే కార్యాలయ భవనం నిర్మించాలని ఆ గ్రామ ప్రజలు పట్టుదలగా ఉన్నారు. పంచాయతీ ఏర్పాటుకు ముందు యర్రంపేట పంచాయతీ విభజన సమయంలో కనకాద్రిపురం(ఆరిపాటిదిబ్బలు)లోనే పంచాయతీ కార్యాలయ భవనం ఉండాలన్న షరతుతోనే తాము కుంతలగూడెం పంచాయతీలో చేరామని, అందువల్ల ఆరిపాటిదిబ్బల వద్దే కార్యాలయ భవనం నిర్మించాలని కనకాద్రిపురం వాసులు పట్టుబడుతున్నారు. 2011 జనాభా వివరాల ప్రకారం చూస్తే.. కుంతలగూడెంలో 905మంది, కనకాద్రిపురంలో 360 మంది ఉన్నారు. జనాభాను బట్టి చూసినా కుంతలగూడెంలోని కార్యాలయ భవనం నిర్మించాలని పట్టుబడుతున్నారు. కుంతలగూడెంలో 7గురు వార్డు సభ్యులు, కనకాద్రిపురంలో 2 మాత్రమే వార్డు సభ్యులు ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఇరు గ్రామాల మధ్య రాజీ కుదర్చడానికి ఎంపీడీఓ, తాహశీల్దారు, డీఎల్పీఓ, మండల ఈఓ ఆర్డీ పంచాయతీ రాజ్ ఎ.ఈలు పలుసార్లు ఆ గ్రామాలకు వెళ్లి చర్చించారు. అయితే ఎవరికి వారు పట్టుదలతో ఉండటంతో గత 6 నెలలుగా భవన నిర్మాణం జరగలేదు. ఈ పరిస్థితుల్లో కుంతలగూడెం ప్రజలు, నాయకులు హైకోర్టును ఆశ్రయించారు.

హైకోర్టు కుంతలగూడెంలోనే కార్యాలయం నిర్మించాలని జిల్లా కలెక్టరుకు ఆదేశాలిచ్చింది. దీనిపై జిల్లా కలెక్టరు కూడా కుంతలగూడెంలోనే పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి ఆదేశాలిచ్చారు. ఇందుకు నిరసనగా కనకాద్రిపురం (ఆరిపాటిదిబ్బలు) వాసులు శుక్ర, శనివారం రెండురోజులు కనకాద్రిపురం పంచాయతీ తాత్కాలిక కార్యాలయం వద్ద ధర్నాతో పాటు రాస్తారోకో జరిపారు. తమ గ్రామంలో పంచాయతీ కార్యాలయ భవనం నిర్మించకపోతే వచ్చే ఎన్నికలను తమ గ్రామం బహిష్కరిస్తుందని, ఎవరూ ఓటు వేయరని ధర్నా కార్యక్రమంలో నిరసకారులు ప్రకటించారు.

ఈ పరిణామాల నేపథ్యంలో స్థానిక ఎంపీడీఓ తదితరులు శనివారం ఆ గ్రామాలకు వెళ్ళి పరిస్థితిని సమీక్షించారు. తాజా పరిస్థితిని ఎమ్మెల్యే బాలరాజుకు నివేదించారు. ఈనేపథ్యంలో పంచాయతీ కార్యాలయ భవనం తక్షణం చేపట్టాలని ఎమ్మెల్యే, అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే తీసుకున్న నిర్ణయం మేరకు కార్యాలయ భవనానికి శంకుస్థాపన కార్యక్రమం ఖరారైంది.

# శ్రీనివాసపురం కార్మెల్ ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకల



**జంగారెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** మండలంలోని శ్రీనివాసపురంలోని కార్మెల్ ప్రార్థనా మందిరంలో శుక్రవారం రాత్రి ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరిగాయి. హైదరాబాద్ నుండి వచ్చిన దైవ సేవకులు బ్రదర్ పి జనార్దన్ ముఖ్య వాక్యోపదేశాలుగా క్రిస్మస్ సందేశాన్ని అందించారు.

చర్చి సంఘ కాపరి బ్రదర్ కలపాల రవికుమార్ క్రిస్టమస్ కేక్ కట్ చేసి శ్రీనివాసపురానికి చెందిన 200 మంది వితంతువులకు చీరలను కార్మెల్ ప్రార్థనా మందిరం తరపున పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా తెలుగుదేశం నాయకులు బొబ్బర రాజ్ పాల్ కుమార్ పాల్గొన్నారు.

# రాజమహేంద్రవరం విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన తపస్ విద్యార్థులు



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెంలోని తపస్ స్కూల్ విద్యార్థులు గత రెండు రోజులుగా రాజమహేంద్రవరం విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన వివిధ శాస్త్రీయ ప్రయోగాలు,వర్కింగ్ మోడల్స్ తిలకించి విశేషమైన జ్ఞానాన్ని సంపాదించారు. విజ్ఞాన కేంద్రంలో ప్రదర్శించిన సైన్సుకు సంబంధించిన ప్రయోగాలు పిల్లల్లో ఆసక్తిని పెంచడమే కాకుండా వారి మేధాశక్తి తార్కిక ఆలోచనలకు దోహద పడతాయని స్కూల్ డైరెక్టర్ బొద్దాల సురేష్ శనివారం మీడియాకు తెలిపారు. విద్యార్థులు విజ్ఞాన కేంద్రాల సందర్శనకు హై స్కూల్ ప్రిన్సిపల్ బి. సత్య నారాయణ, ప్రైమరీ ప్రిన్సిపల్ మినీ మిల్ ఉపాధ్యాయ బృందం తీసుకువెళ్లి పలు అంశాలు వారికి అవగాహన కల్పించారు విజ్ఞాన కేంద్రంలోని ఆడిటోరియంలో సైన్స్ పార్క్ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అక్కడ ఉన్న వర్కింగ్ మోడల్స్ ద్వారా వివిధ సైన్సు కాన్సెప్ట్ ను ఎంతో ఆహ్లాదకరంగా సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో శాస్త్ర విజ్ఞానాలపై మరింత ఆసక్తిని పెంపొందించాయని పేర్కొన్నారు. తపస్ స్కూల్ యాజమాన్యం జంగారెడ్డిగూడెం నుండి రాజమహేంద్రవరం వరకు బస్సు సౌకర్యం కల్పించి రెండు రోజులపాటు విద్యార్థులను తీసుకువచ్చి ఈ విద్య అనుభూతిని అందించిందని తెలిపారు. ఇటువంటి శిక్షణాత్మక పర్యటనలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతో ఉపయోగ పడతాయని స్కూల్ నిర్వాహకులు తెలిపారు.

# రంగా జీవితం ఆదర్శనీయం : 'దేశం' నేత నాయుడు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం చిట్టవరం మదన గోపాల స్వామి వారి ఆలయం దగ్గర రంగా విగ్రహ నిర్మాణ కర్త విస్సా వెంకటేష్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజ రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదల అభివృద్ధి కోసం రంగా ఎనలేని కృషి చేశారని, జీవించినంత కాలం పేద ప్రజల వెంటే ఆయన ఉన్నారని అన్నారు. రంగా జీవించిన సమయం తక్కువే అయినా తరతరాలకు సరిపడా కీర్తిని సంపాదించారని, అత్యున్నత పదవులు ఏమి లేకపోయినా ప్రతి పట్టణాన ప్రతి గ్రామాన విగ్రహాలు ఉన్న ఏకైక నేతగా రంగా ని అభివర్ణించారు, అటువంటి రంగా ని యువత ఆదర్శంగా తీసుకుని కుల మత వర్గ విభేదాలు లేకుండా సమాజంలోని ప్రతి సమస్యపై స్పందించి దాని పరిష్కారానికి కృషి చేయాలని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఆయన వేసిన మార్గంలో నడవాలని నాయుడు అన్నారు. అనంతరం విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. చిట్టవరంగ్రామానికి చెందిన రంగా అభిమానులు, తెలుగుదేశం, జనసేన,బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగులతో అప్రమత్తముగా ఉండాలి

**– జిల్లా వ్యవసాయాధికారి ఉషా కుమారి**



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగులతో అప్రమత్తముగా ఉండాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి ఉషా కుమారి తెలిపారు. మండల పరిధి కృష?వరం గ్రామములో శుక్రవారం రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం క్రింద జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో రైతులకు మొక్కజొన్న పంట పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి ఉషా కుమారి మాట్లాడుతూ ఈ పురుగుల నివారణకు తొలి దశలో ఎకరాకు ఒక లీటరు వేపనూనెను పిచికారి చేయడం ద్వారా గుడ్ల సముదయాలు,మొదటి దశ లార్వాలు నివారించబడతాయని సూచించారు. ఈ కార్యక్రమములో భాగంగా మండల వ్యవసాయాధికారి జె.భవాని ప్రస్తుతం వ్యవసాయ శాఖలో అమలవుతున్న కార్యక్రమాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు శివాజీ ,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకొల్లులో సినిమా షూటింగ్ సందడి



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** సినిమా షూటింగ్ సందడి , సురభి ఎంటర్టైన్మెంట్ పతాకంపై నిర్మాత సురభి హరేంద్రరావు నిర్మిస్తున్న హరి గాడి హరికథ అనే చిత్రం యూనిట్ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు షూటింగు జరిగింది, దర్శకుడు సురేష్ వైవి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు పాలకొల్లు పరిసర ప్రాంతాల్లో షూటింగ్ ఉంటుందని తెలిపారు, ఈ చిత్రంలో కథానాయకుడు ఎడ్లపల్లి హరి, కథానాయకి ప్రియా హెగ్డే నటిస్తున్నారు,

# వైసీపీ నేత కొమ్మినకు పలువురు ఘన నివాళులు



**కామవరపుకోట,మేజర్‌న్యూస్:** మండలంలోని గుంటుపల్లి గ్రామ పంచాయతీలో ఇటీవల చెరువులో పడి ప్రమాదావశాత్తు మరణించిన వైసీపీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి కొమ్మిన నరేష్ గారి దశ దిన కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం కొల్లివారిగూడెంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నేతలు నరేష్ పార్టీకి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. నరేష్ చిత్రపటానికి నివాళులు అర్పించిన వారిలో చింతలపూడి నియోజకవర్గం కన్వీనర్ కంభం విజయరాజు,జిల్లా యువజన అధ్యక్షులు కామిరెడ్డి నాని, వీరిశెట్టి గూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్ రావు,తడికలపూడి సొసైటీ మాజీ చైర్మన్ గుర్రాల రవి కుమార్, చింతలపూడి నియోజకవర్గం ప్రచార కమిటీ అధ్యక్షులు మేరుగు బాబురావు, కామవరపుకోట టౌన్ మాజీ ప్రెసిడెంట్ నానాది సాగర్,వైసీపీ మండల ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి ,,మండల యస్సి సెల్ అధ్యక్షులు సిరిశెట్టి సిద్దిరాజు,సూర్య ప్రకాశరావు, మండల వాలంటీర్ సంఘం అధ్యక్షులు వనం గోపి, సీనియర్ యూత్ నాయుకులు గుమ్మడి శ్రీను, గుంటుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు చావా శ్రీనివాసరావు,పార్టీ సీనియర్ నాయుకులు మోరంపూడి సత్యనారాయణ, ప్రసాద్, సీతారామాయ్య వెంకట రమణ, తదితరులు ఉన్నారు.

# బడేటికి టీడీపీ నేతల అభినందనలు



**ఏలూరు /కామవరపుకోట, మేజర్‌న్యూస్:** జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటికి కామవరపుకోట మండల టీడీపీ నాయకులు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఏలూరులోని ఆయన కార్యాలయంలో చంటిని కలిసిన స్థానిక టీడీపీ నాయకులు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ నాయకత్వంలో కోట మండలంలో నూటికి నూరు శాతం విజయాలు సాధిస్తామని హామీ ఇచ్చారు. కంటిని కలిసిన వారిలో మాజీ జడ్పీటీసీ ఘంటా సుధీర్ బాబు, తడికలపూడి గ్రామం పార్టీ ప్రెసిడెంట్ బొంతు వెంకటేశ్వరరావు, నెక్కలపు సూర్యనారాయణ, గంగాధర రావు, ఏలూరు హరిబాబు, కొయ్యగుర వెంకటేష్, అబ్బూరి సూర్యప్రకాశరావు కసన్నేని శ్రీహరి (బుడ్డి) మెరుగు సుందర్రావు, క్లస్టర్ ఇంచార్జీ డాన్ బొబ్బిలి, నల్లూరి సత్తిబాబు, వేలమటి నాగేశ్వరరావు బోట్లరాజూ, నరేంద్ర రెడ్డి,మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి గోరిక సతీశ్, కామవరపుకోట పట్టణ ప్రధాన కార్యదర్శి బిరుదుగడ్డ రాజేష్, గోధుమ మధు, మల్లెల్లి కాంతారావు,చొక్కా వెంకటేష్, కొలకలూరి రాంబాబు, భీమయ్య,నల్లమిల్లి డేనియల్, యలమర్తి రాంబాబు,నాగరాజు చొక్కా ఇంకా కామవరపు కోట, అడమెల్లి, తడికలపూడి ఎడవల్లి రామన్నపాలెం జలపవారిగూడెం తెలుగుదేశం నేతలు ఉన్నారు.

# సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కామినేని





**కలిదిండి/కైకలూరు,మేజర్ న్యూస్,** ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్,శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్కలిదిండి భోగేశ్వరంలో శ్రీపార్వతి సమేత శ్రీ పాతాళ భోగేశ్వరస్వామివారి దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం నందు ప్రాకార మండప నిర్మాణ పనులకు భక్తులు మరియు దాతల సహకారం కోరకు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కామినేని తమ వంతుగా ప్రాకార మండప నిర్మాణానికి రూ. 3లక్షలు అందించారు. ప్రాకార మండపం పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలోకూటమినాయకులు,ఆలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సూర్య మోడల్ పేపర్ ఆవిష్కరించిన విప్ నాయకర్



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** పదవ తరగతికి సంబంధించిన 'శ్రీ సూర్య మోడల్ పేపర్స్ బుక్' ఆవిష్కరణ, అందజేత కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ శనివారం పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ సూర్య జూనియర్ కళాశాల నియోజకవర్గంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలల పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా రూపొందించిన " ఎస్ఎస్‌సి మోడల్ పేపర్స్ బుక్ "2500 కాపీలను నరసాపురం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పీచు పాలెం ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి అతి ముఖ్యమైనది, విద్యార్థి ఉన్నత లక్ష్యం చేరాలంటే ఆ ఒక్క సంవత్సరం పడిన కష్టం పైనే ఆధారపడి ఉంటుంది కాబట్టి శ్రీ సూర్య జూనియర్ కాలేజీ వారు అందిస్తున్న ఈ ప్రత్యేక " మోడల్ పేపర్స్ బుక్" ఎక్కువ మార్కులు సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు. నియోజకవర్గంలో ప్రతి విద్యార్థి పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించి రాష్ట్రంలోనే నియోజకవర్గాన్ని ఉన్నత స్థాయిలో ఉంచడం తన ఆశయం అని, ఆ అభిలాషను నెరవేర్చే దిశగా ప్రయత్నం చేస్తున్న శ్రీ సూర్య జూనియర్ కళాశాల యాజమాన్యం వారిని ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో సూర్య విద్యా సంస్థల సెక్రటరీ కరస్పాండెంట్ ఘంటసాల బ్రహ్మాజీ ,బొమ్మిడి సూర్యకుమారి కృష్ణమూర్తి, సూర్య కళాశాల అకడమిక్ అడ్వైజర్ బి.రామచంద్ర రెడ్డి, పీచు పాలెం హై స్కూల్ ఇంచార్జ హెచ్ఎం జ్యోత్స్న , ఉపాధ్యాయులు, పదవ తరగతి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్పెల్‌బిలో సత్తా చాటిన మండల విద్యార్థులు



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయిలో జరిగిన ( స్పెల్ బి) పదాల నైపుణ్యంలో కుక్కునూరు విద్యార్థులు ప్రతిభను చాటుకొని విద్యార్థులు ప్రశంశలు పొందారు. మండలం నుండి జడ్పీహెచ్ఎస్ కుక్కునూరు అంబటి సాక్షి పదవ తరగతి విద్యార్థిని మొదటి స్థానం సంపాదించి రీజినల్ స్థాయికి ఎంపికవడం జరిగింది.మండలస్థాయి నుండి జిల్లా కి ఎంపికైన వారికి ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరిగింది ఈ స్పెల్బీలో పాల్గొన్న విద్యార్థులు సాక్షి పదవ తరగతి, విష?వర్ధన్ 9వ తరగతి జడ్పీహెచ్ఎస్ అమరవరం, వర్షిని నాగ శరణ్య ఎనిమిదో తరగతి ఎంపియుపిఎస్ రావిగుడెం ఆహ్వానిత్ ఏడో తరగతి జెడ్ పి హెచ్ ఎస్ చీరపల్లి,మోసే ఆరో తరగతి ఎంపియుపిఎస్ రావి గూడెం. ఈ విద్యార్థులను తమలో ఉన్నటువంటి నైపుణ్యాన్ని గుర్తించి వారు జిల్లా లెవల్లో పోటీ చేసేందుకు మంచి తరీదు ఇచ్చి బహుమతి సాధించడంలో కృషి చేసిన రావిగూడెం ఎమ్ పి యూ పి ఎస్ ఉపాధ్యాయురాలు అక్కమ్మ కెచ్చెల కృషి అమోఘం అని పలువురు ఉపాధ్యాయులు కొనియాడారు.మున్ముందు ఇటువంటి విద్యార్థులను తయారుచేసి మంచి భవిష్యత్తు ఇచ్చే విధంగా విద్యార్థులను తయారుచేయాలని మండల ప్రజలు ఉపాధ్యాయులను ప్రశంశించారు.

## వైసిపి నేత కావలి నానిని పరామర్శించిన డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి



**నరసాపురం,మేజర్ న్యూస్:** వైయస్సార్ పార్టీ నియోజకవర్గ నాయకులు కావలి నాని తండ్రి నరసింహారావు ఇటీవల మరణించారు. శనివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ రాయపేటలోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. మురళీకృష్ణ వెంట పలువురు జనసేన నాయకులు ఉన్నారు.

## బాల్య వివాహాలు చట్టరిత్యా నేరం




**పోడూరు, మేజర్ న్యూస్:** బాల్యవివాహాలు చేయడం చట్టరిత్యా నేరమని ప్యానెల్ న్యాయవాది కర్నీ యోహాను అన్నారు.పోడూరు మండలపరిషత్ కార్యాలయంలో శనివారం డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏలూరు వారి అదేశాల మేరకు ఎలిమినేషన్ అఫ్ చైల్డ్ మ్యారేజస్ 100 రోజుల న్యాయ విజ్ఞాన సదస్సులు కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో కోర్టు పరిధి లోని పోడూరు గ్రామ సచివాలయంలో బాల్య వివాహల రద్దు చట్టం పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సదస్సు లో ప్యానెల్ న్యాయవాది కర్నీ యోహాను మాట్లాడుతూ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ అమరావతి ,డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఏలూరు వారి అదేశాల మేరకు ఎలిమినేషన్ అఫ్ చైల్డ్ మ్యారేజస్ అంశం పై 100 రోజులు అవగాహనా సదస్సులో భాగంగా ఈ సదస్సు నిర్వహించడం జరిగిందని, బాల్య వివాహాలు చెయ్యడం చట్ట రీత్య నేరం అని, దానికి కఠినమైన శిక్ష లు వుంటాయని ఆయన తెలిపారు.అంతేగాక పర్యావరణ సంరక్షనకు గ్రామ ప్రజలందరూ కృషి చెయ్యాలని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ అయిన శెట్టిబత్తుల సువర్ణ రాజు, పంచాయతీ సెక్రెటరీ అయిన ఎమ్. వెంకట లక్ష్మి, గ్రామ పెద్ద అయిన జావ్వాది వీరరాఘవులు, వెంకటేశ్వరరావు, ఏఎన్ఎమ్ లు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు ,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గుంతల రోడ్లకు మోక్షం - ఫలించిన ఎంపీ కృషి

**– జిల్లాలో 59.68 కి.మీ మేర దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు అనుమతుల మంజూరు**

**– ఏలూరు జిల్లా రహదారులకు ప్రత్యేకంగా 23.10 కోట్లు కేటాయింపు**

**– సిఎంకి ధన్యవాదాలు తెలిపిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రహదారులను గుంతలు లేకుండా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీకి అనుగుణంగా రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న పలు రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 500 కోట్లు మంజూరు చేసింది. ఇందులో దాదాపు 300 కోట్లు గతంలో మంజూరు చేసి, పనులు ప్రారంభించకపోవడంతో రద్దైనవి కాగా, 205.12 కోట్లకు తాజాగా పరిపాలనా అనుమతులు ఇచ్చారు. కొత్తగా పరిపాలనా అనుమతులు ఇచ్చిన 205.12 కోట్లలో 117.89 కోట్లు జిల్లా ప్రధాన రహదారులకు, 87.23 కోట్లు రాష్ట్ర రహదారులకు కేటాయించారు. దీనిపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హర్షం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.

ఏలూరు జిల్లాలో –రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఇచ్చిన పరిపాలనా అనుమతుల్లో ఏలూరు జిల్లాకు సంబంధించిన 59.68 కిలోమీటర్ల మేర రహదారులను పునర్నిర్మించనున్నారు. జిల్లాలో వివిధ రహదారులకు మొత్తం 23.10 కోట్ల నిధులు కేటాయించారు. ఇందులో 46.29 కిలోమీటర్ల మేర నిర్మించబోయే జిల్లా ప్రధాన రహదారులకు 15.10 కోట్లు, 13.39 కిలోమీటర్ల మేర నిర్మించబోయే రాష్ట్ర రహదారులకు 8 కోట్లు కేటాయించారు. తీవ్రంగా దెబ్బతిన్న రహదారులను బాగుచేసేందుకు తక్షణ అవసరాల నిమిత్తం ఈ నిధులను వినియోగిస్తారు. ప్రభుత్వం పరిపాలన అనుమతి మంజూరు చేసిన జిల్లా ప్రధాన రహదారుల వివరాలను పరిశీలిస్తే.. చింతలపూడి– కామవరపుకోట మధ్య రహదారిలో పాడైన చోట్ల 5.9 కిలోమీటర్ల మేర, పొంగుటూరు–లక్కవరం మధ్య (4.4 కి.మీ), కోడూరు– చౌటుపల్లి (5.6 కి.మీ) నూజివీడు– రావిచెర్ల (4.95 కి.మీ), నిడమర్రు – చిననింద్రకొలను (1.6 కి.మీ), ధర్మాజీగూడెం– జీలకర్రగూడెం,రంగాపురం– తడికలపూడి రోడ్లు (18.55 కి.మీ) దాకారం (4.09 కి.మీ) జంగంగూడెం – ముసునూరు మధ్య 1.20 కిలోమీటర్ల మేర రహదారులను పునర్నిర్మించనున్నారు. రాష్ట్ర రహదారుల్లో ఏలూరు– జంగారెడ్డిగూడెం మధ్య బాగా దెబ్బతిన్న 5.79 కిలోమీటర్లు ,మేడిశెట్టివారిపాలెం – ఏలూరు రోడ్డు మధ్య పాడైన 7.6 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించనున్నారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాడైన రహదారులకు ఇప్పటికైనా మోక్షం కలుగుతున్నందుకు జిల్లా ప్రజానీకంలో ఆనందం వ్యక్తం అవుతోంది.

# 3న కూచిపూడి నాట్య గురువులు సత్యనారాయణకి పూర్ణకుంభ పురస్కారం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** తెలుగు భాషా సంస్కృతి పరిరక్షణ, అభివృద్ధి విశ్వవ్యాప్తి లక్ష్యంగా ఆంధ్ర సారస్వత పరిషత్తు,ఆంధ్రప్రదేశ్ ఆత్మీయుల సహకారంతో నిర్వహిస్తున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభలు 2026 జనవరి 3,4,5 తేదీలలో గుంటూరులోని శ్రీసత్యసాయి స్పిరిచువల్ సిటీ ప్రాంగణం (హైవే) లోని నందమూరి తారకరామారావు వేదికపై జరగనున్నాయి. ఈ సందర్భంగా కూచిపూడి నృత్యం ద్వారా తెలుగు భాషకు, సంస్కృతికి ప్రపంచవ్యాప్తంగా కళారత్న కెవి సత్యనారాయణ జరిపిన విశేషమైన కృషికి అపార గౌరవంతో,సదాభిమానంతో 3 జనవరి 2026 సాయంత్రం 5 గం.లకు "పూర?కుంభ పురస్కారం" అందుకునుటకు విచ్చేయవలసిందిగా డా.గజల్ శ్రీనివాస్ (కేశిరాజు) అధ్యక్షులు, మహాసభల కోఆర్డినేటర్ ఆంధ్ర సారస్వత పరిషత్తు పెన్మత్స రామచంద్రరాజు ఆహ్వానం పంపారు.

ఈ గౌరవాన్ని అందించడం మాకు అత్యంత ఆనందకరమైన విషయం అని పురస్కారంలో భాగంగా ప్రశంసా పత్రము,పతకము,జ్ఞాపిక అందజేయబడతాయని తెలిపారు.

# రామన్నపాలెం - ఎడవల్లికి బస్సు సర్వీసు వేయరూ...!

**– రెండు దశాబ్దాలుగా బస్సు సర్వీసులు బంద్**

**– 10 గ్రామాల మహిళలకు కలగా ఉచిత బస్సు పథకం..!**



**కామవరపుకోట, మేజర్న్యూస్:** ఏపీలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తోన్న మహిళలకు ఉచిత బస్సు పథక కేవలం ప్రధాన రహదారుల్లో ఉన్న గ్రామాల మహిళలకు మాత్రమే పరిమితం అవుతోంది. నిజంగా పల్లెటూర్లలో ఉన్న పేద మహిళలకు ఈ పథకం వల్ల ఒనగూరే ప్రయోజనం శూన్యం. కనీసం గతంలో ఆర్టీసీ బస్సులు తిరిగిన రూట్లలో అయినా ఇప్పుడు బస్సు సర్వీసులు పునరుద్ధరిస్తే కనీసం కొన్ని గ్రామాలకు అయినా ఉపయోగం ఉంటుందన్న అభిప్రాయం సర్వత్రా వినిపిస్తోంది. కామవరపుకోట మండలంలోని రామన్నపాలెం, తూర్పు ఎడవల్లి గ్రామాల మీదుగా గతంలో రెండు బస్సు సర్వీసులు ఉండేవి. నాడు మంత్రిగా ఉన్న కోటగిరి విద్యాధరరావు స్వగ్రామం తూర్పు ఎడవల్లి కావడంతో కోటగిరి కృషి మేరకు ఏలూరు, తాడేపల్లిగూడెం డిపోలు ఈ గ్రామాల మీదుగా బస్సు సర్వీసులు నడిపేవి. ఈ రూట్లో బస్సు సర్వీసులు పునరుద్ధరిస్తే కామవరపుకోట, ద్వారకాతిరుమల మండలాల్లో పలు గ్రామాలకు చాలా ఉపయోగం. గతంలో ఏలూరు నుంచి వయా ద్వారకాతిరుమల, రాళ్లకుంట,కొమ్మర,పోతేపల్లి,ఎడవల్లి,రామన్నపాలెం మీదుగా చింతలపూడి బస్సు సర్వీసు – అలాగే తాడేపల్లిగూడెం డిపోనుంచి వయా ద్వారకాతిరుమల,రాళ్లకుంట,కొమ్మర,పోతేపల్లి,ఎడవల్లి, రామన్న పాలెం, కామవరపుకోట, చింతలపూడి బస్సు సర్వీసు ఉండేది. ఉదయం, సాయంత్రం పూట రెండేసి ట్రిప్పులు ఈ రూట్లో బస్సులు తిరిగేవి. నాడు ఆ సర్వీసులు 10 గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉండేవి.చాలా సంవత్సరాల నుంచి ఈ బస్సు సర్వీసులు రద్దు చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టింది. అయితే ఈ రూట్లో సర్వీసులు లేక వారు ఈ పథకం వల్ల తమకు ఎలాంటి ఉపయోగం లేదన్న నిరాశ, నిస్పృహలతో ఉన్నారు. తూర్పు ఎడవల్లి,రామన్నపాలెం, ద్వారకాతిరుమల రహదారులు కొత్తగా నిర్మించారు. తూర్పు ఎడవల్లి గ్రామంలో రాజకీయంగా ఉద్దండులు అయిన నాయకులు కూడా ఉన్నారు. ఇప్పటికి అయినా ఈ ప్రాంత నాయకులు గట్టిగా బస్సు సర్వీసులు పునరుద్దరణ కోసం ప్రయత్నించాలని.. ఏపీఎస్ఆర్టీసీ వారు ఈ రూట్లో బస్సు సర్వీసులు తిప్పాలని ఈ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## అభిరామ్ కుటుంబాన్ని పరామర్శించిన విప్ నాయకర్,రామరాజు



**వెంగల్రాయుడు, మేజర్ న్యూస్:** మండలం లోని జెట్టిపాలెం గ్రామానికి చెందిన సీలం అభిరామ్ (19), శుక్రవారం సాయంత్రం విద్యుత్ షాక్‌కు గురై దురదృష్టవశాత్తు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం టీడీపీ పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజుతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అభిరామ్ భౌతికకాయాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సమయంలో కుటుంబానికి తాము అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని వారు భరోసా ఇచ్చారు.ఈ ఘటనపై తీవ్ర సంతాపం తెలియజేస్తూ, బాధిత కుటుంబానికి అవసరమైన అన్ని విధాలా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

## సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయమూర్తి శ్రీదేవి

**– ఒక ఖైదికి వైద్య సదుపాయం అందించాలని ఆదేశం**



**నరసాపురం,మేజర్ న్యూస్ :** ఉమ్మడి జిల్లాల ప్రధాన జిల్లా న్యాయమూర్తి ఛైర్మన్ ఎస్. శ్రీదేవి శనివారం పట్టణంలోని ఉప కారాగారాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి, నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు, అనారోగ్యంగా ఉన్న వారికి అందించే వైద్య సదుపాయాలు ,ముద్దాయిలను అడిగి తెలుసుకున్నారు. జైల్ ప్రాంగణంలో ఉన్న ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని తెలిపారు. మానసిక ఆరోగ్యంతో బాధపడుచున్న ఒక నేరస్తునికి వైద్య సదుపాయం అందేలా చూడాలని జైల్ సూపరింటెండెంట్ ని ఆదేశించారు. వంటశాల పరిశుభ్రతను, ఆహార పదార్థాలు రుచికరంగా ఉన్నాయని జైల్ సిబ్బందిని అభినందించారు. ప్రతీరోజు ఇదే విధంగా ఉంచాలని సూచించారు. జిల్లా జడ్జితో పాటు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ పాల్గొని , బెయిల్ మంజూరు అయినప్పటికీ జామీనుదారులను పెట్టుకునే ఆర్థిక స్తోమత లేనివారిని గుర్తించినట్లు వారికి ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంతో జామీను పొందే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పదవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ.వాసంతి ఇతర న్యాయమూర్తులు జి. గంగరాజు, ఆర్. వరలక్ష్మి, ఎస్. రాజ్యలక్ష్మి,ఉప కారాగారం పర్యవేక్షణాధికారి టి.అప్పారావు, జైల్ సిబ్బంది, ప్యానల్ న్యాయవాదులు డి. నరసింహరాజు, కె .శిరీష, కె. చిట్టి పద్మజ, పి .ఎల్.వి శ్యామ్ కుమార్ పాల్గొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్. శ్రీదేవి కోవెల గుడిలో ప్రత్యేక పూజలు చేశారు.

## మధ్యాహ్న భోజన పథకం సంతృప్తికరం



**చాట్రాయి, మేజర్ న్యూస్:** మధ్యాహ్న భోజన పథకం సంతృప్తికరంగా ఉందని చాట్రాయి మండల విద్యాశాఖ అధికారి 1 మాసగిరి శ్రీనివాస్ తెలిపారు. మండలం లోని మర్లపాలెం మండల పరిషత్ పాఠశాలను శనివారం ఉదయం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తినే పదార్థాలను రుచి చూశారు. విద్యార్థులకు రుచికరంగా భోజనాలు వండి పెట్టడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ ప్రోగ్రాం క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. పాఠశాల హెచ్ఎం అనూష, ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

# సంప్రదాయ ఆహార ఉత్సవం అభినందనీయం





– మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి

కామవరపుకోట, మేజర్ న్యూస్ : వివిధ రాష్ట్రాల ఆహారపు అలవాట్లు,అయా రాష్ట్రాల సంప్రదాయలను పరిచయం చేస్తూ తపస్య విద్యాసంస్థ గొప్ప కార్య క్రమాన్ని నిర్వహించిందని చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ అన్నారు. కామ వరపుకోటలోని తపస్య విద్యా సంస్ద శనివారం నిర్వహించిన సంప్రదాయ ఆహారోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని స్టాల్‌ను రిబ్బన్‌కట్ చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ఎపి,ఒడిస్సా,జారండ్ వంటి దేశంలోని ఇరవైఒక్క రాష్ట్రాల ఆహారం ఇతర సంప్రదాయాలనుపరిచయం చేయడం ముదాహవమన్నారు. ఈ ప్రాంతంలో ఇటువంటి కార్యక్రమం ఇదే ప్రధమమని ఆయన అన్నారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్ధులకు దేశంలోని ఇతర సంస్కృతీ సంప్రదాయాలు, ఆహారపు అలవాట్ల గురించి తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. కార్య క్రమాన్ని నిర్వహించిన స్కూల్ ఛైర్మన్ తోకల రాజేష్,అకడమిక్ డైరెక్టర్ జగన్ లను మురళి అభినందించారు. తాడిచర్ల, ఆడమిల్లి సర్పంచులు పసుమర్తి పార్ధసారధి,గూడపాటి కేశవరావు తడికలపూడి సొసైటీ ప్రశిడెంట్ తూతా బాలాజీకుమార్, కామవర పుకోట మాజీ సర్పంచ్ ఘంటా సత్యంబాబు,టిడిపి మండల ప్రశిడెంట్ కిలారు సత్యనారాయణ,తాడిచర్లశశివిద్యాసంస్ధప్రిన్సిపాల్ ప్రసాద్,కామవరపుకోట ఎంఇఓ–2 ప్రశాంతకుమార్,జనసేన నాయకులు ఎం.శ్రీను, బొబ్బిలి వీరబాబు బిజెపికి చెందిన కాకి సురేష్‌కుమార్,నందూరిభాను, విద్యార్ధుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వార సత్వ ఆస్తి రిజిస్ట్రేషన్‌కు

## భారీ మొత్తంలో వసూళ్లు : మాజీ సర్పంచ్ కూనపరెడ్డి



**నరసాపురం, మేజర్ న్యూస్:** తల్లిదండ్రుల నుండి వారసత్వంగా వచ్చిన ఆస్తిని వారి కుటుంబ సభ్యులకు ఇష్టపూర్వకంగా రాసుకునే హక్కు ఉంటుంది. దీనికి ఆధారంగా వారికి ఇచ్చే ఆస్తికి రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు అతి తక్కువ ఖర్చుతో ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. అయితే స్ధానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ వారసత్వపు ఆస్తిని బదిలీ చేయాలంటే వాస్తవానికి 100 నుండి 1000 రూపాయలు వరకు అవుతుంది. కానీ ప్రభుత్వం ఇచ్చిన జీవోకు వ్యతిరేకంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో అదనపు సొమ్ము 25వేల నుండి 35 వేల రూపాయల వరకు వసూలు చేసి సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వైయస్ పాలెం మాజీ సర్పంచ్ కోనప రెడ్డి విజయ రంగారావు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కాలంలో నా భార్య కాలం చేసిందని భార్య నుండి సంక్రమించిన ఆస్తిని తన కుమారుడు,కుమార్తెకు ఇచ్చేందుకు రిజిస్టర్ కార్యాలయానికి వెళ్ళగా సుమారు 2వేలు రూపాయలతో అవ్వవలసిన రిజిస్ట్రేషన్ కు 25 వేలు నుండి 35 వేల వరకు 35వేల రూపాయల వరకు వసూలు చేశారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు ఇలా చేయడం వల్ల కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ విషయాన్ని జిల్లా ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు. ఇకనైనా ఈ అక్రమ వసూళ్ల దందాపై ఆదికారులు చర్యలు తీసుకోవాలని రంగారావు కోరారు.

## సిఐటియు మహా సభ జయప్రదం చేయాలి



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా సిఐటియు ఆధ్వర్యంలో జనవరి 4న ఏర్పాటు చేసిన మహా సభ జయప్రదం చేయాలని సిఐటియు ఇరగవరం మండలం కన్వీనర్ జిత్తిగ రామాంజనేయులు పిలుపునిచ్చారు. శనివారం ఇరగవరం మండల కేంద్రంలో బహిరంగ సభ కరపత్రాన్ని అయన విడుదల చేశారు.ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గాన్ని, కార్మిక చట్టాల్ని అంతం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నిందని అన్నారు. ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో ఆల్ ఇండియా సిఐటియు మహాస భలు జరుగుతున్నాయని 31 నుంచి మూడో తేదీ వరకు దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులు సమస్యలపై చర్చిస్తారని చెప్పారు. ఈ సమావేశాల్లో భవిష్యత్ కార్యాచరణ, కర్తవ్యాలను రూపొందిస్తారని తెలిపారు. జనవరి 4వ తేదీన కార్మికుల సమస్యలు పరిస్కారం చేసేవరకు ఈ పోరాటాలు సాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.వేణుగోపాల్ రావు,ఏ,సత్యవతి పి,వెంక టేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి




**నరసాపురం,మేజర్ న్యూస్ :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు బాల్య వివాహాలను నిరోధించాలని కోరుతూ ఈనెల 20వ నుండి 2026 మార్చి నెలాఖరు వరకు సుమారు వంద రోజులు బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమాలు చేపట్టినట్లు నరసాపురం బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వెన్న సూర్య ప్రకాష్ రావు తెలిపారు. శనివారం ప్రభుత్వ బాలికొన్నత పాఠశాల నందు బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు జె.నరసింహం అధ్యక్షత వహించారు. పాఠశాలలో విద్యతో పాటు వివిధ చట్టాలపై కూడా విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు.పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ జయలక్ష్మి పాల్గొని బాల్యవివాహాలపై జరుగుతున్న పరిణమాలు క్షుణ్ణంగా వివరించారు. అమ్మాయికి 18 సంవత్సరాలు నిండాలని, అబ్బాయికి 21 సంవత్సరాలు నిండాలని తెలిపారు. మైనర్ విద్యార్థులుగా ఉండి వివాహాలు చేసుకుని జీవితాలు పాడు చేసుకోవద్దని తెలిపారు.ప్యానెల్ లాయర్ శిరీష మాట్లాడుతూ ఫేస్ బుక్,ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలో తెలియని వారితో పరిచయం మంచిదికాదన్నారు.గుడ్ టచ్ బాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలని, గ్రామాల్లో బాల్య వివాహాలు జరిగినట్లు తెలిస్తే 1098,15100 టోల్ ఫ్రీ నంబర్ సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో పిఎల్వీ యం విజయకుమార్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం సొసైటీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు కృషి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** జంగారెడ్డిగూడెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం (సొసైటీ) ద్వారా ఈ సంవత్సరం రైతంగానికి రూ 27,22,14,200 సొసైటీ ప్రెసిడెంట్ మానికల నాగేశ్వరరావు శుక్రవారం మీడియాకు తెలిపారు. సొసైటీ కార్యాలయం భవనంలో ప్రెసిడెంట్ నాగేశ్వరావు మాట్లాడుతూ క్రాప్ రుణాలు 50 మందికి రూ.7,36,16,896 ఎల్ టి రుణాలు,751 మందికి రూ.9,20,82,970లు మొత్తం రూ.27,22,14,212లు అందచేశామని తెలిపారు. అదే విధంగా సొసైటీలో డిసిసిబి షేర్స్ రూ.2,23,69వేలు డిపాజిట్లు రూ.1,59,41,598 డిసిసిబి రుణాలు రూ.3,80 లక్షల రైతుల నుండి రుణాలు చెల్లించవలసి ఉందన్నారు. ఈ ఏడాది ఆగస్టు 20న పాలక వర్గం పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత రైతులకు రైతు నేస్తం ద్వారా రూ.3 కోట్ల 10 లక్షలు 26 మంది క్రాఫ్ట్ రుణాలు 73 మందికి రూ.35 లక్షలు ఇతర రుణాలుగా మొత్తం 3 కోట్ల 73 లక్షల 88వేల605 రుణాలుగా అందజే శామని తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటుకు క ృషి చేస్తా మని తెలిపారు.మీడియా సమావేశంలో డైరెక్టర్లు పాతూరి అంబేద్కర్,కొంబాడా దుర్గా వరప్రసాద్,కార్యదర్శి బోడా ఆనంద్ పాల్గొన్నారు.

## వైభవంగా రెండవ రోజు నృత్యోత్సవాలు, నృత్య పోటీలు





**ఏలూరు, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్క ృతిక శాఖ ఆధ్వర్యంలో ఏలూరు వై.ఏం. హెచ్.ఏ హాల్లో అభినయ నృత్యభారతి 30వ వార్షిక జాతీయ స్థాయి నృత్యోత్సవాలు,నృత్య పోటీలు రెండవ రోజు వైభవంగా జరిగాయి. నేటి నృత్యకౌముది పురస్కార గ్రహీతలు హైదరాబాద్‌కు చెందిన టి.కావ్యారావు ప్రదర్శించిన భరతనాట్యం, బెంగళూరుకు చెందిన నిధికా లూంభా ప్రదర్శించిన కథక్ నృత్యం, వరంగల్ కు చెందిన వైష్ణవి మార్గం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం, శ్రీకాకుళంకు చెందిన రామ కౌండిన్య శ్రీభాష్యం కూచిపూడి, హైదరాబాద్‌కు చెందిన ఛార్మిళా వెంకట్ కూచిపూడి అంశాలు ప్రేక్షకులను ఆశ్చర్య చకితులను చేశాయి.

అంతర్జాతీయ అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్ అవార్డు గ్రహీత స్వర్గీయ డా.యార్లగడ్డ జగన్మోహనరావు మెమోరియల్ సేవా తపస్వి అవార్డులను వివిధ రంగాలలో విశేష క ృషి చేస్తున్న సేవామూర్తులు ఆలపాటి నాగేశ్వరరావు ( మానవత సేవలు) బి.వి.రమణ మూర్తి ( విద్యారంగం) డా.ఏం.ఎస్. చౌదరి( సినీ,నాటక రంగం) కమ్ముల ఆదినారాయణ (యోగా గురువులు) పిలగల కొండలరావు (ప్రభుత్వసేవలు) లయన్ చిల్లపల్లి రామమోహనరావు (లయనిజం) ఎస్.ఎం.ఖాసీం( సంగీతం) సాలా భోగేశ్వరరావు( సామాజిక సేవ) సాతుపాటి శ్యాంబాబు (స్వచ్ఛంద సేవలు)లకు సేవా తపస్వి అవార్డులు అందచేసినట్టు సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నాట్యాచార్య లయన్ దువ్వి హేమాసుందర్ తెలిపారు. ఆహ్వాన కమిటీ గౌరవాధ్యక్షులు,సర్ సి.ఆర్.ఆర్.విద్యాసంస్థల కార్యదర్శి డాక్టర్ ఎం.బి.ఎస్.వి.ప్రసాద్ మాట్లాడుతూ అభినయ నృత్యభారతి గత 30సంవత్సరాలుగా సాంస్కృతిక రంగంలో జాతీయ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయం అన్నారు.

# కొలుసు పెద్ద రెడ్డయ్య ట్రస్ట్‌చే 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం



**చాట్రాయి, మేజర్‌న్యూస్:** మండలంలోని చనుబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "కొలుసు పెద్ద రెడ్డయ్య ఛారిటబుల్ ట్రస్ట్"ద్వారా మంత్రి కొలుసు పార్థ సారథి పంపించిన అల్పాహారాన్ని ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ మోరంపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ మంత్రి పార్థ సారథి చేపట్టిన ఈ 'నారాలోకేష్ విద్యామృతం' ద్వారా సోమవారం బిస్కట్ ప్యాకెట్లు,మంగళవారంఅరటి పండ్లు, బుధవారం శనగలు,గురువారం గోధుమరవ్వ ఉప్మా,శుక్రవారం వేరుశనగ గుళు లేదా స్వీట్స్, శనివారం టమాటా బాత్, ఆదివారం ఎగ్ ఫ్రైడ్ రైస్ అందిస్తారన్నారు. బృహత్తరమైన ఈకార్యక్రమం ద్వారా విద్యార్థులకు సమయం కలిసి వచ్చిచక్కగా చదువుకొని మంచిమార్కులు సంపాదించుకుంటారని మోరంపూడి అన్నారు. ఈసందర్భంగా నక్కా రాము వచ్చే పదవ తరగతి పరీక్షల్లో స్కూల్ ఫస్ట్ వచ్చిన స్టూడెంట్ కి రూ. 5వేలు, సెకెండ్ వచ్చిన స్టూడెంట్ కు రూ:4వేలు, థర్డ్ వచ్చిన స్టూడెంట్ కు రూ:3వేలు నగదు బహుమతి ప్రకటించారు. మండలంలోని పోలవరం హైస్కూల్లో మండల పార్టీ మాజీ అధ్యక్షులు మరిడి వెంకటేశ్వరరావు (చిట్టిబాబు) ఆధ్వర్యంలో విద్యార్థులకు పోషకాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ బన్నే వీరయ్య, చీదిరాల మారేశ్వర రావు, బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు నెక్కళపు వెంకటేశ్వర రావు, బుర్రి శ్రీకర్, విస్సంపల్లి రాజా, దార్ల సురేష్ కుమార్, గోపయ్య గారి రమేష్, మారాజు వెంకటేశ్వర రావు, బుజ్జోడు, ప్రశాంత్,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు పరిశీలించిన రెవెన్యూ ,మున్సిపల్ ,పోలీస్ అధికారులు



**జంగారెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** గోకుల తిరుమల పారజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జంగారెడ్డిగూడెంలో ఈనెల 30వ తేదీ మంగళవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందఠరేగా భక్తులు గిరిప్రదక్షిణ క్యూలైన్లో ప్రసాదం ఇన్ని ప్రదేశ్ అన్న ప్రసాదం పార్ కింగ్ ఏర్పాట్లను శనివారం ఎస్సై వీరప్రసాద్, మున్సిపల్ కమిషనర్ కే వెంకటరమణ ఆర్డిఓ ఎం రమణ డిప్యూటీ తహసిల్దార్ కే రమేష్ ఆలయ కార్యనిర్వహణ అధికారి కలవర శ్రీనివాస్, ధర్మకర్తల మండలి చైర్మన్ తాళ్లూరి రామకృష్ణ,ట్రస్ట్ బోర్డ్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి తగు సూచనలు ఇచ్చారు. ధనుర్మా సం 12వ రోజు సందఠరేగా ఈరోజు వేలాది సంఖ్యలో భక్తులు గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు రవికుమారాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి విశేష పూజలు జరిగాయి. భక్తులకు ఉచిత అన్నప్రసాద వితరణ దాతలుగా రామకృష?,ఆర్.డి. ఓ ఎం.వి.రమణ వ్యవహరించారు. నవభారత్ యాజమాన్యం నాగ శ్రీనివాస ప్రసాద్,లక్ష్మి చంద్ర పద్మజా రూ. 5లక్షలు ఆలయానికి విరాళంగా అందజేశారు. వీరిని ఆలయ మర్యాదలతో సన్మానించేవారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండలి అల్లూరి రామకృష్ణ,సభ్యులు కొప్పుల నాగ సురేంద్ర, కన్నా కృష్ణ,అన్నప్రగడ వీర రాఘవరావు,ముప్పిడి విష్ణు భాను నాని,లోవ కుమారి, భవాని, తదితరులు పాల్గొన్నారు. ఆలయానికి రూ. 6లక్షల 50వేలు ఆదాయం వచ్చినట్లు ఈవో కలవర శ్రీనివాస్ తెలిపారు.

## అవయవ దానంపై అవగాహన ర్యాలీ ప్రారంభించిన ఎమ్మెల్యే బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** పి ఎం పి అసోసియేషన్ 63వ వార్షికోత్సవ సందర్భంగా ఏలూరు ఆశ్రమం హాస్పిటల్ లో అవయవదానం పై అవగాహనా సదస్సు కు వెళుతున్న ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం దగ్గరనుండి ఏలూరు వెళ్ళుటకు ద్విచక్ర వాహనాలు పై హెల్మెట్ ధరించి, ప్రజల కు అవగాహనకల్పిస్తూ బయలుదేరిన ర్యాలీ ని శాసన సభ్యులు బోలిశెట్టి శ్రీనివాస్ జండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. రాష్ట్ర కార్యదర్శి వి బి టి రాజు, జనతా డాక్టర్ ఎల్ ఎస్ వి నాగేశ్వరావు, పి.ఎం.పి అధ్యక్షులు జితేంద్ర, కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి రమేష్ తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గం నుండి 82మంది పి ఎం పి సభ్యులు ఏలూరు వెళ్లారు. ఈ కార్యక్రమంలో త్రినాథ్, లోవరాజు, గిరిధర్ సింగ్,వై గోపాలకృష్ణ, వెంకటాచారి తదితరులు సేవాలందించారు.

# ఆక్రమణలను తక్షణమే తొలగించాలి




**: డిప్యూటీ స్పీకర్ రఘురామ ఆదేశం**

**ఉండి, మేజర్ న్యూస్:** ఉండి బస్టాండ్ సమీపంలోని మసీదు ప్రాంతంలో ఉన్న ఆక్రమణలను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను డిప్యూటీ స్పీకర్,ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు ఆదేశించారు. శనివారం సాయంత్రం బస్టాండు మసీదు ప్రాంతాల్లో ఆక్రమణలను పరిశీలించారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ, మసీదు పక్కన ఉన్న ఇరిగేషన్ భూములను కాపాడుకోవడం ఎంతో అవసరమని, ఆక్రమణలకు గురైన ప్రాంతాలను గుర్తించి వెంటనే తొలగింపు చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. స్పందించిన అధికారులు రోడ్ మ్యాప్‌ను తీసుకువచ్చి ఆక్రమణలకు సంబంధించిన వివరాలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజుకు వివరించారు. ఉండి బస్టాండ్ పరిసరాలలో ఉన్న ఖాళీ స్థలాలను కూడా ఆయన పరిశీలించారు.

క్యాంబెల్ సత్రంలోని షాపింగ్ కాంప్లెక్స్‌ను సందర్శించి, పై అంతస్తులో ఉన్న పది షాపులను వెంటనే మరమ్మతులు చేసి అద్దెకు ఇవ్వాలని ఆదేశించారు బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ఎనిమిది షాపులకు సిమెంట్ పనులు పూర్తి చేసి రంగులు వేయించి అద్దెకు ఇవ్వాలన్నారుఈ కార్యక్రమంలో డిసీ చైర్మన్ తోట ఫణి, వైస్ డీసీ చైర్మన్ మంతెన సాయి లచ్చిరాజు,ఉండి మండల టీడీపీ అధ్యక్షుడు కరిమెరక నాగరాజు, డిప్యూటీ తహసీల్దార్ సూర్యనారాయణరాజు, రెవెన్యూ, ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల అధికారులు, టిడిపినాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ విజయసారధికి ఘనసత్కారం

**- హరివిల్లు, పెన్షనర్స్ సంయుక్త ఆధ్వర్యం**



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక హరివిల్లు స్వచ్ఛంద సేవా సంస్థ, పెన్షనర్స్ సంఘ సంయుక్త ఆధ్వర్యంలో సమాజానికి విశిష్ట సేవలందిస్తున్న స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ బి. విజయసారధిని శనివారం కమీషనర్ చాంబర్ నందు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. సత్కారసభకు హరివిల్లు ,అధ్యక్షులు వంగా నరసింహారావు అధ్యక్షత వహించగా, హరివిల్లు, పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వంగా నరసింహారావు మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గం అభివ ృద్ధి బాటలో నడిపిస్తున్న స్థానిక హ్యాట్రిక్ ఎమ్మెల్యే,రాష్ట్ర జలవనరుల అభివ ృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిర్మల రామానాయుడు ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించే విధంగా వ ృత్తిపట్ల అంకిత భావం కలిగిన అధికారులను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## 31న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయాలి

**- ఎంపీడీవోలు,మున్సిపల్ కమిషనర్లు ఏర్పాట్లు పూర్తి చేయాలి**

**- డిఆర్డిఏ,మెప్మా అధికారులు పర్యవేక్షించాలి**



**భీమవరం,మేజర్ న్యూస్:** నూతన సంవత్సరాన్ని ద ృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1,2026న ఇవ్వవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను ఒకరోజు ముందుగానే డిసెంబర్ 31,2025న పంపిణీ చేయాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ విషయాన్ని ద ృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని మండల పరిషత్ అభివ ృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఈ నెల 30న అవసరమైన నగదు ఉపసంహరణకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పింఛన్ లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమయానికి పంపిణీ జరిగేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఈ విషయాన్ని ప్రజలకు తెలిసేలా ప్రచారాన్ని కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. పింఛన్ల పంపిణీ ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేనని తెలిపారు.

## ఏఎంసీ మాజీ చైర్మన్ సాంబశివరాజు ఆకస్మిక మృతి



**ఉండి, మేజర్ న్యూస్::** ఉండి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, లయన్స్ క్లబ్ సభ్యుడు సాగిరాజు సాంబశివరాజు (65) శనివారం ఉదయం ఆకస్మిక మ ృతి చెందారు. ఈ సందఠరేగా పలువురు ఆయన మ ృతదేహానికి సందర్శించి ఘనంగా నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు ఈ సందఠరేగా పలువురు మాట్లాడుతూ సాంబశివరాజు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా రెండు పర్యాయములు పనిచేసిన సమయంలో పుంత రోడ్లను అభివృద్ధి చేసి రైతుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు సాంబశివరాజు మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజుకు అత్యంత సన్నిహితులు. లయన్స్ క్లబ్ సభ్యునిగా పలు సేవా కార్యక్రమాలు చేసిన సాంబశివరాజు కరోనా సమయంలో ఉండి గ్రామంలోని అన్ని వర్గాల నిరుపేదలకు అవసరమైన నిత్యావసర సరుకులు, ఆహార పొట్లాలు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు అటువంటి వ్యక్తి మ ృతితో ఉండి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి పార్టీలకతీతంగా పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఆయన మ ృతదేహానికి నివాళి అర్పించడం జరిగింది.

# ఎస్టీ ఉద్యోగ సంఘ నాయకులకు సేవా తపస్వి పురస్కారాలు



**ఏలూరు మేజర్ న్యూస్:** ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా నాయకులు సాలా భోగేశ్వరరావు, సాతుపాటి శ్యాంబాబు సేవా తపస్వికి పురస్కారాలు ఏలూరులో శనివారం రాత్రి స్వీకరించారు.సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు సమక్షంలో మాజీ మంత్రి మరడానిరంగారావు,ప్రముఖసామాజిక వేత్తలులేళ్ళ వెంకటేశ్వర రావు, లంకా వెంకటేశ్వర్లు, మానవత నాగేశ్వరరావు, పుల్లాబొట్ల పురుషోత్తం, వల్లకవి శ్రీనివాసరావు, కెపిరావు, కస్తూరిరావు, కొమ్మొజు శ్రీనివాసరావు, మేతర అజయ్‌బాబు, తదితరుల చేతుల మీదగా అవార్డులు అందుకొనిఘన సన్మానాన్ని స్వీకరించారు.ఇరువురు నాయకులు సుదీరికాలం నుంచి ఎస్టీలతో పాటు సమాజంలో ఉన్న విభిన్న వర్గాలకు చెందిన నిరుపేదలకు ఉచిత సేవలు అందిస్తున్నారు. అభినయ న ృత్య భారతి 30 వ వార్షికోత్సవ సందర్బంగా ఆ సంస్థ వారికి సేవా తపస్వి పురస్కారాలను బహుకరించింది. నాట్యాచార్య డి.హేమ సుందర్ సేవా తపస్వి అవార్డులకు వారిని ఎంపిక చేశారు.పురస్కారాలు స్వీకరించిన సీనియర్ నాయకులు సాలా భోగేశ్వరరావు పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉద్యోగ ఆరంభం నుంచి 55 ఏళ్ల పాటు నిరవధికంగా సామాజిక సేవలో ఉన్నారు.ప్రస్తుతం ఎస్టీ ఉద్యోగుల సంఘానికి నేషనల్ జాయింట్ సెక్రటరీగా వ్యవహరిస్తున్నారన్నారు.ఖజానా శాఖలో గెజిటెడ్ అధికారిగా సేవలందిస్తున్న సాతుపాటి శ్యాంబాబు గత 20 సంవత్సరాలుగా నిరుపేద విద్యార్థిని - విద్యార్థులకు విద్యాపరమైన సేవలతో పాటు, బిడ్డల నిరాధరణకు గురైన వృద్ధులకు సేవలందిస్తున్నారు.ఆయన ఎస్టీ ఉద్యోగుల సంఘానికి ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా విధులు నిర్వహిస్తున్నారు.ఇరువురి పురస్కార మహోత్సవానికి ఎస్టీ ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సాంబశివరావు, భూక్య రమేష్ నాయక్, దేవరకొండ సుశీల, జగన్నాథం బాలరాజు బాబు, యలుబూడి సత్య భారతి, దేవరకొండ సురేష్, స్నేహిత్, శశి, తదితరులు పాల్గొన్నారు.

## రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన

- విప్ బొలిశెట్టి శ్రీనివాస్



**పెంటపాడు, మేజర్ న్యూస్ :** పెంటపాడు మండలం, వల్లూరుపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డుకి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సిసి రోడ్డును త్వరితిగా పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను, ఆదేశించారు. గత ప్రభుత్వంలో రోడ్డులు లేని దుస్థితి, విద్యుత్ దీపాలు లేని దుస్థితిని, మనం చూసాం. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, అనుభవంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆలోచనలతో గ్రామాలన్నీ అభివ ృద్ధి చెందుతున్నాయి అన్నారు. ఎన్ ఆర్ జి ఎస్ నిధులనుండి 12 కోట్ల రూపాయలు పనులు అభివ ృద్ధి జరిగిందన్నారు. అదేవిధంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 14.16 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేశారన్నారు. రాచర్ల రోడ్డును కూడా పూర్తి చేస్తామన్నారు. సీఎం నిధులతో మెయిన్ రోడ్డు ను పూర్తి చేయగలుగుతున్నామన్నారు. కూటమి ప్రభుత్వంతో తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివ ృద్ధి చెందుతుందన్నారు. మండల అధ్యక్షుడు పుల్లా బాబి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ కట్టు బోయిన వెంకటలక్ష్మి, పసల అచ్యుతం, పేతిన గిరిధర్, పాతూరి రాంప్రసాద్ చౌదరి, పసల కొండ, పాలూరి వెంకటేశ్వరరావు, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్, కోడే కాళీ,గ్రామ సర్పంచ్ ఎంపీటీసీలు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడమే లక్ష్యం

: హైకోర్టు న్యాయవాది జయ సరిత



**పాలకొల్లు, మేజర్ న్యూస్ :** స్థానిక బద్దా వాని పేట లో నివాసం ఉంటున్న వైఎస్ఆర్సీపీ నాయకులు బద్ద అంతర్వేది కుమారుడు బద్ద వెంకట రెడ్డికి బ్రెయిన్ స్ట్రోక్ రావడం అనారోగ్య పాలయ్యారు, మం దులు ఖర్చులు కోసం రూ.4వేలు ఆర్థిక సహాయం అందజేసిన న్యాయ వాది వైఎస్ఆర్ సీపీ మహిళా విభాగం స్టేట్ ప్రధాన కార్య దర్శి కాకినాడ జిల్లా మహిళా విభాగం ఇంఛార్జి కర్రా జయ సరిత.

ఈ కార్యక్రమంలో 27వ వార్డ్ ఇంఛార్జి ఉప్పేపండు, వార్డ్ ప్రెసిడెంట్ పాలపర్తి క ృపా నాథ్,బద్ద అంతర్వేది,నేదురుమల్లి మధు సూదన రావు, కలిగిటి వర ప్రసాద్, పెనుమాల బన్ను,, పెనుమాల రాకేష్,ఉప్పే సత్య నారాయణ,అద్దంకి ప్రవీణ్ కుమార్, వైఎస్ఆర్సీపీ యూత్ జనరల్ సెక్రటరీ దేవా రాజేష్ కుమార్, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు రాపాక శివ కుమార్ రామానుజుల చిన మధు టౌన్ మహిళా ప్రెసిడెంట్ పేచ్చెట్టి లక్ష్మీ విమల, కుసుమ ఝాన్సి హేమలత,జ్యోతి తదితరులు పాల్గొన్నారు,

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి : ప్రభుత్వ విప్ వినాయకర్



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** డెవలప్మెంట్ కమిషనర్ (హస్తకళలు), టెక్స్టైల్స్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారి సహకారంతో అపిటికో లిమిటెడ్, హైదరాబాద్ ఆధ్వర్యంలో లేసు హస్తకళా మహిళలకు ఇంప్రూవ్డ్ టూల్కిట్స్, కుట్టు మెషీన్లు పంపిణీ శనివారం జరిగింది. మండలంలోని కొప్పర్రు గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ నల్లి వరలక్ష్మి అధ్యక్షత వహి ంచారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కూడా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ సహాయ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి, టీడీపీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, జనసేన నియోజకవర్గ నాయకులు పోలిశెట్టి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు.ఈ సందరరేగా శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, లేసు అల్లే మహిళలు ఈ ఆధునిక మెషీన్లు, టూల్కిట్స్‌ను సద్వినియోగం చేసుకొని తమ ఉత్పత్తుల నాణ్యతను మరింత పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిగినీడి రాజలక్ష్మి, ఎంపిటిసి పత్తి లక్ష్మీ సంపూర్ణ, వలవల నాని, రావూరి సురేష్, పోలిశెట్టి నళిని, పోలిశెట్టి గణేశ్వరరావు,ముక్కు బాబురావు, పిప్పల సత్య శ్రీ, పోలిశెట్టి సుబ్బలక్ష్మి, నేదునూరి సావిత్రి పాల్గొన్నారు. అపిటికో లిమిటెడ్ తరపున పీడీ సుధీర్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ శిక్షణ పొందిన వారికి కుట్టు మిషన్లు అందించే ఏర్పాటు చేస్తామన్నారు. జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

## నేడు రాష్ట్ర ఆర్థిక మంత్రి 'పయ్యావుల' నరసాపురం మండలం పర్యటన



**భీమవరం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య శాఖల మంత్రి పయ్యావుల కేశవ్ ఈ నెల 28న నరసాపురం మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు జిల్లా సమాచార శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ 27వ తేదీ శనివారం రాత్రి 8.45 గంటలకు విజయవాడ హెూటల్ నోవాటెల్ నుండి బయలుదేరి రాత్రి 11 గంటలకు అంబేద్కర్ కోనసీమ జిల్లా మల్కిపురం డిండి రిసార్ట్స్ కు చేరుకుని రాత్రి బస చేస్తారు. 28వ తేదీ ఆదివారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రితో కలిసి నరసాపురంలో ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు.ఉదయం 10 గంటలకు దిండి రిసార్ట్స్ నుండి బయలుదేరి 10:45 గంటలకు పెదమైన వానిలంక డిజిటల్ భవన్ కు చేరుకుంటారు. మధ్యాహ్నం 1.15 గంటల వరకు పీఎం లంకలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు నరసాపురం చేరుకుంటారు. భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు కవిటం దేవాలయం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 3.30 గంటలకు బయలుదేరి విజయవాడ వెళ్తారు.

## వ్యక్తిగత విభేదాలతోనే హత్య

- 48 గంటల్లోనే కేసు చేధించిన పోలీసులు



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** వ్యక్తిగత విభేదాలు బెదిరింపులు కారణంగానే కలలతో కొట్టి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలిందని జీలుగుమిల్లి సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద విలేకరుల సమావేశంలో సీఐ మాట్లాడుతూ బుట్టాయిగూడెం మండలం మరల గూడెం అటవీ ప్రాంతంలో జరిగిన హత్య కేసును 48 గంటల్లోనే చేదించినట్లు ఆయన తెలియజేశారు. కొయ్యలగూడెం మండలం సరిపల్లి గ్రామానికి చెందిన శిల్పారాణికి అదే మండలం రామానుజ పురం గ్రామానికి గణేష్‌కి వ్యక్తిగత విభేదాలు ఉన్నట్లు చెప్పారు. వ్యక్తిగత విభేదాలు బెదిరింపులు కారణంగానే పథకం ప్రకారం కర్రలతో కొట్టి ఆమెను హత్య చేసినట్లు దర్యాప్తుల తేలిందని తెలియజేశారు. గణేష్ దగ్గర నుండి కొన్ని భౌతిక సాక్షాలు లభించడంతో కేసును మరింత వేగంగా చేదించడం జరిగిందని అన్నారు. 48 గంటల్లోనే కేసును చేదించినందుకు జిల్లా ఎస్పీ,పోలవరం డిఎస్పి అభినందించినట్లు తెలియజేశారు.ఆయనతోపాటు స్థానిక ఎస్ఐ దుర్గా మహేశ్వరరావు సిబ్బంది ఉన్నారు.

### ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ : ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**తాడేవల్లిగూడెం, మేజర్ న్యూస్:** ప్రజల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఆ ం ం గొ ల ను గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురైన వ్యక్తికి వైద్య సాయం కోసం ఎల్ఓసి అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆరుగొలను గ్రామానికి చెందిన చింత ధనలక్ష్మి అగ్ని ప్రమాదానికి గురైందని ఆమెను మెరుగైన చికిత్స కోసం రాజమండ్రి ఆసుపత్రికి తరలించామని అన్నారు. వైద్య ఖర్చులకోసం రూ. 5,50వేలకు ఎల్ ఓ సి వైద్య ఖర్చులు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వమంజూరు చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల సమస్య ల పరిష్కారం కోసం అంకిత భావం తో పనిచేస్తుందని అన్నారు.